RNI: TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 శనివారం20 జులై2024 పేజీలు : 6

Digital Edition

# విద్యా వ్యవస్థలో సరికొత్త విధానం

## 3వ తరగతి వరకు అంగన్ వాడీల్లోనే ప్లేస్కూల్ తరహా బోధన

## 4 నుంచి సెమీ రెసిడెన్షియల్స్.. విద్యార్థులకు రవాణా సదుపాయం

### విద్యావేత్తలతో చర్చించి ప్రణాళికలు రూపొందిచాలని విద్యాశాఖకు ముఖ్యమంత్రి ఆదేశాలు



మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను, విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా సరికొత్త విధానంతో ముందుకు వెళ్లాలని విద్యా శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని విద్యాశాఖ ముఖ్య కారదర్శి బుర్రా వెంకటేశం గారు, ఇతర అధికారులకు సీఎం సూచించారు. ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ కు సమాంతరంగా అన్ని చోట్లా సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కొనసాగించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారితో కలిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ పై విద్యా శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో సీఎం ఈ మేరకు సూచనలు చేశారు.అంగన్ వాడీలకు సింగిల్ టీచర్చిన్న పిల్లలకు సొంత గ్రామాల్లోనే సౌకర్యవంతంగా ఉండేలా ప్లే స్కూల్ తరహాలో 3వ తరగతి వరకు అంగన్ వాడీ కేంద్రాలలోనే విద్యాబోధన చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అంగన్ వాడీలలో ఇప్పుడున్న సిబ్బందికి అదనంగా విద్యా బోధన కోసం ప్రత్యేకంగా ఒక టీచర్ నియమించేలా ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు.రెసిడెన్షియల్స్ కు రవాణా సదుపాయం3వ తరగతి వరకు అంగన్ వాడీ ప్లే స్కూల్ లో బోధన తర్వాత విద్యార్థులు 4వతరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకునేలా ప్రణాళికలు ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే ఆయా గ్రామాల నుంచి విద్యార్థులు సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కు వెళ్లివచ్చేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించేలా చూడాలని సీఎం సూచించారు.విద్యావేత్తలతో చర్చించాక పైలట్ ప్రాజెక్టురాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ప్లే స్కూల్, సెమీ రెసిడెన్షియల్ విధానాలకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయడానికంటే ముందే విద్యా వేత్తల అభిప్రాయాలు తీసుకోవాలని విద్యా శాఖను ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యావేత్తల సూచనలను బట్టి ముందుగా ఒకట్రెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టేలా ప్రణాళికలు ఉండాలని సీఎం చెప్పారు. సీఎస్ఆర్ ఫండ్స్ తోనూ..పాఠశాల్లో వసతులు, సౌకర్యాల పెంపు కోసం ప్రభుత్వ నిధులతోపాటు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ ( సీఎస్ఆర్) ఫండ్స్ పైనా దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు. వీటితోపాటు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఆంధ్రప్రదేశ్ లో రుణమాఫీ చేసేది

# ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:

తెలంగాణలో మాదిరిగా ఆంధ్రప్రదేశ్

లోనూ రైతుల రుణమాఫీ చేయాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలశుక్రవారం ఎక్స్ ద్వారా కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల తలసరి అప్పులో, దేశవ్యాప్తంగా మొదటి స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ లో రైతు రుణమాఫీ ఎందుకు చేయరని ఆమె ప్రశ్నించారు.సుమారు రూ. 2,45,554 రుణం ప్రతి రాష్ట్ర రైతు నెత్తి మీద కత్తిలా వేలాడుతోందని పేర్కొన్నారు. గడచినా దశాబ్దంలో అటు కరువు, తుఫానులు, ఇటు పూర్తికాని ప్రాజెక్టులు, సర్కారుల నిర్లక్ష్యం, వెరసి రాష్ట్ర వ్యవసాయం సర్వనాశనం అయిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. మరి డబుల్ ఇంజిన్ సర్కారు నడుపుతున్న కూటమి సర్కార్, కేంద్ర సాయంతో ఎందుకు రుణమాఫీ చేయరని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ఇచ్చిన మాట ప్రకారం కచ్చితంగా చేసి ఉండేదని గుర్తు చేశారు. ఇప్పటికైనా రైతు రుణమాఫీ చేసి, చితికిపోయిన ఏపీ రైతులకు చేయూతనివ్వాలని ఆమె కోరారు. ఇది ఛాయిస్ కాకూడదు, బాధ్యత అనుకోవాలని సూచించారు.



## నిబంధనల ప్రకారం

# జగన్ కు భద్రత

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:

కండిషన్లో లేని వాహనాలు ఇచ్చారని, భద్రత తగ్గించారని మాజీ సీఎం జగన్, ఆయన పార్టీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తప్పుబట్టింది. జగన్కు ప్రస్తుతం జడ్స్ సెక్యూరిటీకి ఇచ్చే భద్రత ఉందని పోలీసుశాఖ నిర్ధరించింది. వాహనం ఫిట్నెస్పై వైకాపా చేస్తున్న ఆరోపణలను ప్రభుత్వం తోసిపుచ్చింది. జగన్కు కేటాయించిన వాహనం పూర్తి ఫిట్నెస్ ఉందని కండిషన్ చూసిన తర్వాతే వీఐపీకి కేటాయించామని అధికారులు స్పష్టం చేశారు. సౌకర్యంగా లేదని జగన్ కారు దిగి.. వాహనం ఫిట్గా లేదని ప్రచారం చేయడం తగదంటున్నారు.జగన్ కారు దిగిన తర్వాత అదే కాన్వాయ్లో ఆ వాహనం వెళ్లిందని ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. జగన్ వెంట వచ్చిన వాహనాలు నిలిపివేశారనే ప్రచారాన్ని కొట్టిపారేశారు. ర్యాలీలు, సభలకు అనుమతి లేదని, జగన్ వెళ్లే పరామర్శ కార్యక్రమానికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నామని ఓ ప్రకటనలో తెలిపారు. నిబంధనల ప్రకారం ప్రస్తుతం జగన్కు భద్రత కల్పిస్తున్నామని పేర్కొన్నారు.





## చిరంజీవి ఎందుకు

# మద్దతు ఇవ్వడం లేదు

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:

రైతులకు నష్టం జరుగుతుందని

ఢిల్లీలో ధర్నా చేస్తున్న రైతులకు హీరో చిరంజీవి ఎందుకు మద్దతు ఇవ్వలేకపోతున్నాడని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. ప్రశ్నించారు. రుణమాఫీ హామీ నెరవేర్చిన తరుణంలో ఆయన గాంధీభవన్లో మీడియాతో మాట్లాడుతూ నటుడు చిరంజీవిపైనా సంచలన వ్యాఖ్యలు చేశారు."తెలంగాణలో రుణమాఫీ పైసలతో ఫోన్లు అన్ని టింగు టింగుమంటున్నాయి. ఆగస్టు 15 లోపు 2 లక్షల మాఫీ అయిపోతుంది. దీనికి సాక్ష్యం రైతులే. ఫోన్ లలో మెసేజ్ లు చూసి రైతు ల ఇళ్ళలో సంబరాలు జరుగుతున్నాయి. కానీ, బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు గత రాత్రి నిద్రలేదు. కేటీఆర్ ట్విట్టర్ కే పనికొస్తడు.. పనికి పనికిరాడు. మా ప్రభుత్వానికి ఇంకా నాలుగున్నర సంవత్సరాల టైం ఉన్నా.. అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే ఇచ్చిన హామీ నెరవేర్చాం.ఢిల్లీలో ధర్నా చేస్తున్న రైతులకు హీరో చిరంజీవి ఎందుకు మద్దతు ఇవ్వలేకపోతున్నాడని ధ్వజమెత్తారు.



## అవార్డు అందుకున్నవాస్విక్, ఫౌండేషన్.




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగాం జిల్లా బచ్చన్నపేట వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి, వైస్ ఛైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి, ఉప్పలాంచి హేమంత్,కి వాస్విక్ ఫౌండేషన్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలలో చేస్తున్న సేవలను గుర్తించి ఢిల్లీకి చెందిన నేషనల్ హ్యూమన్ వెల్ఫేర్ కౌన్సిల్, వారు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇన్స్పైరింగ్ యూత్ అఫ్ ఇండియా, అవార్డ్స్ నీ డిల్లీ లోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా వేదికగా అందించారు,అనంతరం ఫౌండేషన్ ఛైర్మెన్ నరేష్ కుమార్ మాట్లాడుతూ తాము చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డుకి ఎంపిక చేసినందుకు ఆనందంగా ఉందని తెలిపారు,అనంతరం వాస్విక్ ఫౌండేషన్ వైస్ ఛైర్మెన్ నూకల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డు వరించడం ఆనందంగా ఉందని దీనితో సమాజంపట్ల మరింత బాధ్యత పెరిగిందని తెలుపుతూ బాధ్యతగల ఈ దేశ పౌరులుగా ప్రతి ఒక్కరూ వారి వారి వ్యక్తిగత జీవితంలో పదిశాతం సమయాన్ని గాని,పదిశాతం సంపదని గాని సమాజ శ్రేయస్సుకై వెచ్చించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.







## ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో నాణ్యత పాటించాలి



ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ
మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ జిల్లా పరిధిలోని చౌడారం కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలను ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలు తెలుసుకొనుటకు జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగని సుమ సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్టల్ లో సరిగ్గా నాణ్యమైన భోజనం అందించడం లేదని అన్నారు.అదే విధంగా విద్యార్థినులకు నీళ్ళ ద్వారా స్కిన్ ఎలర్జీ వస్తుందనని,విద్యార్థినులకు మరుగుదొడ్లు బాగా లేవని వెంటనే జిల్లా విద్యశాఖాధికారి సందర్శించాలని డిమాండ్ చేశారు.సమస్య పరిష్కారం చూపక పోతే విద్యార్థులను సమీకరించి ఉద్యమాలు చేపడతాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆర్య,మోహన్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని రెండో వార్డులో ఫ్రైడే క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అనిత వాంకుడోత్ మాట్లాడుతూ వచ్చేది వర్షాకాలం కాబట్టి రోగాల నుండి అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు.పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆఫీసర్ శంకర్,స్టాఫ్ నర్స్ అనిత,ఆశా వర్కర్ మనోహర్,ఆర్పీ సంధ్య,తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



# కార్యకర్తకు అండగా జంగిటి విద్యానాథ్ .



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశ్వవాపూర్,గ్రామంలో అనారోగ్యంతో మరణించిన నిమ్మ రాజిరెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించి ఆర్థిక సాయం అందించారు అనంతరం ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల సంతోష్ రెడ్డి , మాజీ ఎంపీపీ అరగొండ పరుశరాములు, సీనియర్ నాయకులు నిమ్మ సంజీవరెడ్డి, నిమ్మ బాల్ రెడ్డి ,మాజీ అధ్యక్షులు నిమ్మ శ్రవణ్ కుమార్ రెడ్డి, శిర్ర కరుణాకర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకి ఉచిత కంటి వైద్య శిబిరం



టీజేయూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు

జూలై 19 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయూ) కార్యాలయంలో టీజేయూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల కోసం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో డాక్టర్ సుమంత్ కంటి హాస్పిటల్ సహకారంతో ఈ నెల 21న ఆదివారం రోజున నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వియోగం చేసుకోవాలని అన్నారు,జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఏదైనా కంటి సమస్యలు ఉన్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలు చేయించుకోవాలని కోరారు,పరీక్షల అనంతరం డాక్టర్ సూచన మేరకు కంటి అద్దాలు,మందులు ఉచితంగా ఇస్తారని తెలిపారు, సమయం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు డాక్టర్ విజయ్ భార్గవ్ హాస్పటల్ పక్కన,మీనా నగర్ భువనగిరిలో ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేయూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి,టీజేయూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్,టీజేయూ మండల కార్యవర్గ సభ్యురాలు దంతూరి సుమలత,టీజేయూ మండల కార్యవర్గ సభ్యులు పొన్నగాని సతీష్ గౌడ్,గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాల విద్యార్థు లపై సమస్యలపై కెవిపిఎస్ ఆధ్వర్యంలో అధ్యయన యాత్రలు




మన సాక్షి గొంతుక, జూలై 19. (చెన్నూర్)

చెన్నూరులో ఏర్పాటుచేసిన సమావేశంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్స్, స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్,కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలపై జూలై 20 నుండి కెవిపిఎస్ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అధ్యయన యాత్రలు ప్రారంభిస్తున్నామని. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్ గారు మాట్లాడుతూ హాస్టల్స్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు అనేక హాస్టల్లో దుప్పట్లు పెట్టెలు ప్లేట్లు అందలేదన్నారు. ఒకపక్క నిత్యవసర సరుకులు ధరలు రోజురోజుకు ఆకాశన్ని అంటుకుంటున్నాయి. కానీ వసతి గృహాలు విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రుచికరమైన భోజనం అందడం లేదన్నారు. ఒక వార్డెన్ రెండు మూడు హాస్టల్లు చూస్తున్నారన్నారు. పర్యవేక్షణ లోపం జరుగుతుందన్నారు. ప్రతి హాస్టల్ కు రెగ్యులర్ వార్డెన్ నియమించాలన్నారు. జిల్లావ్యాప్తంగా సర్వేల్లో వచ్చిన సమస్యలపై కలెక్టర్ సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వసతి గృహాల సమస్యలు పరిష్కారం చేసే దిశగా కెవిపిఎస్ పోరాటాలను నిర్వహిస్తుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నూర్ మండల కన్వీనర్ జుమిడి కుమార్ నాయకులు కామెర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ జనగామ నూతన నగర కార్యవర్గం ఎన్నిక



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

ఏబీవీపీ జనగామ నూతన నగర కార్యవర్గంను శుక్రవారం ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ విభాగ్ కన్వీనర్ అయిత నిఖిల్ మరియు జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి, జిల్లా టెక్నికల్ సెల్ కన్వీనర్ హర్షవర్ధన్ పాల్గొన్నారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గత 76 సంవత్సరాల నుండి అనేక పోరాటాలు ఉద్యమాలు చేస్తూ అనుక్షణం విద్యార్థుల కోసం మరియు దేశ రక్షణ కోసం పనిచేస్తున్న ఏకైక సంస్థ అఖిల భారత విద్యార్థి పరిషత్ అని,ఆనాడు ఐదుగురు తోటి ప్రారంభమైన ఏబివిపి ఈనాడు ప్రపంచంలోనే 50 లక్షలు మెంబర్షిప్ తో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఏబీవీపీ ముందుకు సాగుతుంది.ఎంతోమంది ప్రాణ త్యాగాల వల్ల ఈరోజు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యకర్తలు భారత్ మాతాకీ జై అంటూ ముందుకు సాగుతున్నారు.ఆనాడు కాకతీయ విశ్వవిద్యాలయంలో నక్సలైట్ల ఆరాచకాలు జరుగుతున్న రోజుల్లో జాతీయ జెండాను కూడా ఎగిరేసిన అలాంటి సమయంలో సామ జగన్ మోహన్ రెడ్డి ముందుకు వచ్చి జాతీయ జెండాలు ఎగరేసి దేశ గౌరవాన్ని కాపాడారు.అలాంటి ఎంతోమంది ప్రాణాల త్యాగాల వల్లనే ఈరోజు ఏబీవీపీ ప్రపంచంలోనే విద్యార్థి సంస్థగా నిలిచింది.ఏదైతే భారత సైనికులు 24 గంటలు దేశం కోసం సరిహద్దుల్లో కాపలాగా ఉంటారో ఈ యొక్క దేశం కోసం విద్యార్థుల కోసం 24 గంటలు విద్యార్థి సైనికులు లాగా ఏబీవిపి కార్యకర్తలు ఉంటారు.అదేవిధంగా ఏబీవీపీ అంటే విద్యార్థులకు గుర్తొచ్చేది ధర్నాలు,ర్యాలీలు.కానీ ఏబీవీపీ అంటే వాటికే పరిమితం కాకుండా ఎంతోమంది తెలివిగల విద్యార్థుల కలలని బయటికి తీసుకురావాలని కోసం వివిధ రంగాలలో చదువుతున్నటువంటి విద్యార్థుల కోసం వివిధ ఆయమాలు ఏర్పాటు చేయడం జరిగింది.బీటెక్ చదువుతున్నటువంటి విద్యార్థుల కోసం టెక్నికల్ సెల్,ఫార్మసీ చదువుతున్నటువంటి విద్యార్థులకు ఫార్మా విజన్,మెడిసిన్ చదువుతున్నటువంటి విద్యార్థులకు మెడివిజన్ ,ఎస్ఎఫ్ డి ,ఎస్ఎఫ్ఎస్,ఇండి జీనియస్, కలమంచి మరెన్నో ఆయమాలతో విద్యార్థులలో ఉన్న కలలను విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలు తెలపడానికి ఏబీవీపీ ఇలాంటి ఎన్నో అవకాశాలు ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి కార్తీక్,దొంగోని వంశీ,నితీష్, మహేందర్,రాకేష్ ,గణేష్ ,శ్రీధర్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## బలి బలి బలి బొబ్బలి బోనాల పాట పోస్టర్ ఆవిష్కరణ



పూర్తి పాటను విడుదల చేసిన ప్రముఖ సినీ హీరో బచ్చు వెంకట్,సినీ దర్శకులు రాజ్ తాళ్ళూరి
మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ (జూలై 19):

జేఎస్కే ట్యూన్స్,జనగామ యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో బోనాల పండుగను పురస్కరించుకొని పండుగ విశిష్టతను పాటగా మలిచి చిత్రీకరించిన బలి బలి బలి బొబ్బలి బోనాల పాట పోస్టర్ శుక్రవారం హైద్రాబాద్ లో ఆవిష్కరణ చేసి అనంతరం సినీ హీరో బచ్చు వెంకట్,ప్రముఖ సినీ దర్శకులు రాజ్ తాళ్ళూరి పూర్తి పాటను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనుమరుగైపోతున్న కళలను కళాకారులను ప్రోత్సాహించాలని పేర్కొన్నారు.ఈ క్రమంలో యువత ముందుకు రావడం ఆదర్శనీయమని అభినందిస్తూ,పాటను అందరూ ఆదరించాలని పిలుపునిచ్చారు.ఈ పాటలో లయ మౌని,మౌని బినాల్, వుప్పుల కిరణ్ కుమార్ ఆచార్య, బబ్లూ జాన్ నటీనటులుగా ముఖ్య పాత్రలు పోషించారు.పాట రచన,సంగీతం జే ఎస్ కే ట్యూన్స్ అధినేత చిలుమోజు సాయికిరణ్, డి ఓ పి ప్రవీణ్ బుజ్జి,దర్శకత్వం విజయ్ పన్నీరు,కొరియోగ్రఫీ మాస్టర్ ప్రశాంత్ ఏపీఎస్,డీజే సాయి అనంతారం పాట సాంకేతిక నిపుణులు.ఈ ఆవిష్కరణ, విడుదల కార్యక్రమంలో జేఎస్కే ట్యూన్స్ బృందం విజయ్ పన్నీరు, బబ్లు జాన్,డీజే సాయి,రవళి తదితరులు పాల్గొన్నారు.

# 75వ వన మహోత్సవం...

ఇంటింటా చెట్లు నాటుదాం ప్రకృతిని కాపాడుదాం..
మన సాక్షి గొంతుక / మల్లంపేట్/ తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెళ్లిమెల్లి సురేష్...

దుండిగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మల్లంపేట గ్రామంలో 75వ వన మహోత్సవం ఘనంగా జరిపారు. దుండిగల్ మున్సిపల్ 22వ వార్డు కౌన్సిలర్ సంధ్యా హనుమంతరావు పలు కాలనీలలో చెట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సంధ్యా హనుమంతరావు మాట్లాడుతూ... ప్రకృతిని కాపాడుకునే బాధ్యత ప్రజలందరిలో ఉంది అని ఈ వర్షాకాలంలో అధిక సంఖ్యలో చెట్లు పెంచి కాలుష్య నివారణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ అధికారులు మరియు స్థానిక కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు.



# వృక్షో రక్షతి రక్షితః..

మన సాక్షి గొంతుక/ దుండిగల్/ తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్..



దుండిగల్ మున్సిపల్ పరిధిలోని మల్లంపేట గ్రామం 21 వ వార్డు కౌన్సిలర్ ఏంబరి లక్ష్మీ ఆంజనేయులు మరియు మున్సిపల్ అధికారులు సంయుక్తంగా 21 వ వార్డు పలు కాలనీలో బస్తీల్లో చెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మీ ఆంజనేయులు మాట్లాడుతూ.. ప్రజలు అందరూ కలసి కాలనీలో ఇండ్లలో చెట్లు నాటాలి. చెట్లు నాటడం వల్ల కాలుష్య నివారణ మరియు వాతావరణ పరిరక్షణ జరుగుతుందని ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం లో ఉండడానికి తోడ్పాటు పడుతుందని వ్యక్తం చేశారు.



# తడ్కల్ లో మౌలాలి పీర్ల ఊరేగింపు



కంగ్టి, జూలై 19, మన సాక్షి గొంతుక :-

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో శుక్రవారం మొహర్రం నెల 12వ తేదీన మౌలాలి పీర్ల ఊరేగింపు పండుగ సందర్భంగా మౌలాలి సవారి ఘనంగా నిర్వహించారు. మౌలాలి పీర్లు పూర విధుల్లో గుండా ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తులు తమ మొక్కులను చెల్లించుకున్నారు. ప్రధాన చౌరస్తా వద్ద ప్రత్యేక జాతరను సంతరించుకుంది. గ్రామ యువకులు ప్రత్యేక మజ్నా ఆడి అందరినీ ఆకట్టుకున్నారు. కొందరు యువకులు వివిధ వేషధారణలో నైరుత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చేర్యాల మార్కెట్ చైర్మన్ గా నల్లనాగుల శ్వేత వెంకటాచారి

మనసాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన నల్లనాగుల శ్వేత వెంకటాచారి, కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశామని, కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి, చేర్యాల మార్కెట్ చైర్మన్ గా, నియమించారు, అనంతరం శ్వేత వెంకటాచారి మాట్లాడుతూ, మాకు మార్కెట్ చైర్మన్ గా, నియమించినందుకు, జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి, కాంగ్రెస్ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ పదవితో మాకు మరింత బాధ్యత పెరిగిందని, కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామ జిల్లాను మరింత అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని అన్నారు, రైతు సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కరిస్తామని, రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని చైర్మన్గా ఎన్నికైన శ్వేత వెంకటాచారి అన్నారు,

